క్లుప్తంగా

సన్నాహక సభ విజయవంతం చేయండి



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

హుజూరాబాద్: పింఛన్ల పెంపునకు ఈ నెల 7న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ నిర్వహించే సన్నాహక సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. గురువారం పట్టణంలోని ప్రతాప సాయిగార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వికలాంగుల ఆసరా పింఛన్ పెంపునకు 13న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించే సింహగర్జన సభను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో నాయకులురాజు, తునికి వసంతం, మొలుగూరి అశోక్, రోంటాల రాజు, అంబాల రాజు, మిట్టపల్లి రాజేష్ తదితరులున్నారు.

జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



మాట్లాడుతున్న కొప్పుల శంకర్

హుజూరాబాద్: హుజూరాబాద్‌లో ఈ నెల 17న జరిగే గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా ఐదో మహాసభను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ కోరారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు, పీఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనం రూ.26 వేలు, ప్రమాదవశాత్తు మృతిచెందిన కార్మికుల కుటుంబానికి రూ.15 లక్షల ఇన్సూరెన్స్ అందించాలని, మహాసభకు కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గుగ్గిల రాములు, అడపా అరవింద్, ఆకునూరు సుధాకర్, భిక్షపతి, కొలిపాక ఎల్లయ్య, ఉమా, సరోజన, ఎడ్ల శ్రావణ్, ఉమ్మడి, శ్రీకాంత్, రాజు, కవిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

వీణవంక: ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు రాపర్తి అఖిల్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం మాట్లాడారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిందని మండిపడ్డారు. విద్యాశాఖమంత్రి లేక విద్యావ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని, గురుకులాల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని అన్నారు.

ఉద్యోగ విరమణ



పుల్లయ్యను సన్మానిస్తున్న సిబ్బంది

ఇల్లందకుంట: ఇల్లందకుంట ఎంపీడీవో జిల్లేపల్లి పుల్లయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమం గురువారం ఎంపీవో రాజేశ్వర్‌రావు, కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనను శాలువాలు, పూలదండలతో సన్మానించారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

డుమ్మా టీచర్లకు చెక్!

- నేటి నుంచి ఉపాధ్యాయులకు ఫేస్ రికగ్నేషన్
- హాజరు పక్కాగా ఉండేలా విద్యాశాఖ చర్యలు
- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అడుగులు

కరీంనగర్: పాఠశాలలకు రాకుండా, విద్యార్థులకు పాఠాలు బోధించకుండా విధులకు గైర్హాజరవుతున్న ఉపాధ్యాయులను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఉపాధ్యాయుల హాజరుశాతంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇందుకోసం ఫేస్ రికగ్నైజ్ అటెండెన్స్ విధానానికి(ఎఫ్ఆర్ఎస్) శుక్రవారం నుంచి శ్రీకారం చుడుతోంది. ఈ మేరకు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ నుంచి జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు అందాయి. విద్యాశాఖ కార్యాలయాల్లో ఉద్యోగులు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమయపాలన పాటించే విధంగా, హాజరును వారే నేరుగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేలా యాప్‌ను తీసుకొచ్చింది. సంబంధిత ఉద్యోగి సెల్‌ఫోన్‌లోనే టీజీఎఫ్ఆర్ఎస్ అనే యాప్‌ను డౌన్‌లోడ్ చేసి వారి హాజరును నేరుగా ఆన్‌లైన్‌లో పంపించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. గతేడాది నుంచే ఫేస్ రికగ్నేషన్ యాప్‌ను ఉపయోగించి పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతాన్ని నమోదు చేస్తున్నారు.



ఫేస్ రికగ్నేషన్ యాప్ ఇలా

జిల్లాలోని 651 ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్, మున్సిపల్ పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో ఈ విధానం అమలు చేయనున్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది 3,890 మంది పనిచేస్తున్నారు. ఉద్యోగుల సమయపాలనకు కొత్తగా ప్రవేశపెట్టిన టీజీఎఫ్ఆర్ఎస్ యాప్‌ను సంబంధిత ఉద్యోగి స్మార్ట్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేస్తారు. మొదటగా ఉద్యోగి వివరాలతో రిజిష్టర్ చేసుకొని లాగిన్ కావాలి. యాప్ ఇన్‌స్టాలేషన్ సమయంలోనే సంబంధిత కార్యాలయం, పాఠశాల ఆవరణ లాంగిట్యూడ్, లాటిట్యూడ్లను టెక్నీషియన్ అప్‌లోడ్ చేస్తారు. ఒక్కసారి లాగిన్ అయిన తరువాత యాప్ నిరంతరంగా వినియోగించవచ్చు. ఇక ఉద్యోగి ఉదయం నిర్దేశిత సమయానికి కార్యాలయంలోకి వచ్చిన తరువాత యాప్‌ను ఓపెన్ చేసి క్లాక్ ఇన్ అనే ఆప్షన్‌పై నొక్కితే సదరు ఉద్యోగి వచ్చిన సమయం ఆన్‌లైన్‌లో సంబంధిత పర్యవేక్షణ అధికారికి చేరుతుంది. ఆఫీసులో పని సమయం, ముగిసిన తరువాత క్లాక్‌ఔట్ అనే ఆప్షన్‌పై టచ్ చేస్తే ఉద్యోగి కార్యాలయాన్ని విడిచి వెళ్లే సమయాన్ని, పనిచేసిన గంటలను లెక్కించి తిరిగి సంబంధిత పర్యవేక్షణ అధికారి ఆన్‌లైన్‌లో చేరుతుంది.

జిల్లాలో పాఠశాలలు, ఉపాధ్యాయులు

పాఠశాల	సంఖ్య	ఉపాధ్యాయులు
ఉన్నత	149	1,556
ప్రాథమికోన్నత	76	410
ప్రాథమిక	426	1,924
మొత్తం	651	3,890

ఉత్తమ బోధనే లక్ష్యంగా

ప్రభుత్వ, పరిషత్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదన్న ఫిర్యాదులున్నాయి. చాలామంది పనిచేస్తున్న చోట నివాసం ఉండకుండా దూర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తూ స్కూళ్లకు వేళకు చేరుకోవడం లేదు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పరస్పరం సహకరించుకుంటూ విధులకు హాజరు కాకున్నా మరుసటి రోజు రిజిష్టర్‌లో సంతకాలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పాఠశాలలకు ఉపాధ్యాయులు డుమ్మా కొడుతున్నారనే ఆరోపణలు రావడంతో ఫేస్ రికగ్నేషన్ హాజరు నమోదు అమల్లోకి తెచ్చింది.

జవాబుదారీతనం పెరుగుతోంది



ఫేస్ రికగ్నేషన్ విధానంతో జవాబుదారీ తనం పెరుగుతోంది. ఉద్యోగులు సమయపాలన పాటిస్తారు. ఉపాధ్యాయులు పాఠశాలకు ముందస్తుగా చేరుకుంటే విద్యార్థుల హాజరు అదేస్థాయిలో పెరుగుతోంది. సాంకేతిక లోటుపాట్లను సవరించి పకడ్బందీగా అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో, కార్యాలయాల్లో వర్తింపజేయాలి. బోధన, బోధనేతర సిబ్బందికి ఫేస్‌రికగ్నేషన్ యాప్‌తో అటెండెన్స్ విధానం ఉండాలని తీసుకున్న ప్రభుత్వ నిర్ణయంతో ఉపాధ్యాయ డుమ్మాలకు, ఆలస్యానికి చెక్ పడుతుంది.

– మర్రి జైపాల్‌రెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి

ముఖ హాజరు ఉండాల్సిందే



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అమలవుతున్న ముఖ హాజరు విధానం ఉపాధ్యాయులకు కూడా అమలు చేస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయి. పాఠశాలలను పర్యవేక్షించే రెగ్యులర్ ఎంఈవోలు, డిప్యూటీ డీఈవో పోస్టులను భర్తీ చేయకుండా, ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించకుండా, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయకుండా కేవలం ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం వల్ల విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కష్టసాధ్యం.

– ముల్కల కుమార్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు

సమస్య పరిష్కరించాలని నిరాహార దీక్ష



దీక్ష విరమింపజేయిస్తున్న అధికారులు

జమ్మికుంట: పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కాలనీ సాయిబాబా ఆలయం ఎదుట వరదకాలువకు శాశ్వత పరిష్కారం చూపాలని మాజీ వార్డు సభ్యుడు తూడి రవిచందర్‌బాబు గురువారం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టగా కాలనీవాసులు, బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. వరదకాలువ ఆక్రమణలకు గురికావడంతో వర్షాకాలంలో ముంపునకు గురవుతున్నామని, ఆక్రమణలు తొలగించాలని పలుమార్లు మున్సిపల్, కలెక్టర్‌కు విన్నవించినా సమస్య పరిష్కరించడంలేదన్నారు. పోలీసులు, మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, ఏఈ నవీన్, టీపీవో శ్రీధర్ దీక్ష స్థలానికి చేరుకొని మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్‌తో ఫోన్‌లో మాట్లాడించారు. వరదకాలువ నిర్మాణానికి నిధుల మంజూరుకు ప్రభుత్వానికి నివేదిక పంపించామని, ముంపునకు గురికాకుండా చర్యలు చేపడుతున్నామని, నిధులు మంజూరుకాగానే మాస్టార్ ప్లాన్ ప్రకారం వరదకాలువ నిర్మిస్తామని, కాలువ ఆక్రమించినవారికి నోటీసులు ఇస్తామని హామీ ఇవ్వడంతో దీక్ష విరమించాడు. దీక్షకు బీజేపీ నాయకులు ఎర్రబెల్లి సంపత్‌రావు, పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, జీడి మల్లేశం మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ సతీస్, కానిస్టేబుల్ జలేందర్, కాలనీవాసులు దిండిగాల మల్లయ్య, నసిరొద్దీన్, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, మధిర రవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



బ్యాగులు అందజేస్తున్న ఎంఈవో, తదితరులు

విద్యార్థులకు బ్యాగులు అందజేత

జమ్మికుంటరూరల్: మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎస్ఆర్‌కే డెయిరీ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఎంఈవో హేమలత గురువారం బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం ఎంఈవో మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సాయం చేయడం అభినందనీయమని, డైయిరీ ప్రతినిధులకు హెచ్ఎం దబ్బెట రవీందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కోరపల్లి కాంప్లెక్స్ హెచ్‌శ్రీం సమ్మయ్య, ఎస్ఆర్‌కే ప్రతినిధులు వేణు, రమేష్‌రెడ్డి, టీచర్లు బలరాం, కుమారి, నాగరాజు, గుర్రప్ప, స్పందన పాల్గొన్నారు.



నగదు అందిస్తున్న ఎంఈవో మధుసూదనాచారి

నగదు ప్రోత్సాహకం..

మానకొండూర్: బిగ్ హెల్ప్ ఫౌండేషన్ కరీంనగర్ ద్వారా మానకొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి ఎం. మధుసూదనాచారి గురువారం నగదు అందజేశారు. 2024–25 విద్యా సంవత్సరంలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ఎక్కువ మార్కులు సాధించిన పది మంది విద్యార్థులకు రూ.తొమ్మిది వేలు ప్రోత్సాహకంగా అందజేశామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చివేత



సాక్షి స్పందన

శంకరపట్నం: మండలంలోని మెట్‌పల్లి లో లెవల్ వంతెనపై గుంతలను వాహనదారులు క్రషర్‌డస్ట్‌తో పూడ్చివేయించారు. భయంభయంగా ప్రయాణం అనే కథనం 'సాక్షి'లో జూన్ 28న ప్రచురితం కావడంతో స్పందించారు. సొంతంగా క్రషర్‌డస్ట్, మొరంతో గుంతలు చదును చేయించారు.

మోడల్ స్కూల్‌లో స్పాట్ అడ్మిషన్లు

చొప్పదండి: మండలంలోని రుక్మాపూర్ మోడల్ స్కూల్‌లో 2025–26 విద్యా సంవత్సరానికి ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ నిమ్మల సుధాకర్ తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాల కోసం పాఠశాలను సంప్రదించాలని కోరారు.

వెదురుగట్టలో సివిల్ రైట్స్‌డే

చొప్పదండి: మండలంలోని వెదురుగట్టలో గురువారం సివిల్ రైట్స్‌డే నిర్వహించారు. పౌరహక్కులకు భంగం కలిగించొద్దని నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్ సూచించారు. మాజీ ఎంపీపీ చిలుక రవీందర్ మాట్లాడుతూ.. ఉన్నత విద్య ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని, ప్రతి ఒక్కరూ విద్యను నిర్లక్ష్యం చేయొద్దన్నారు. సమావేశంలో స్థానిక అంబేడ్కర్ సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ ఏపీఎంగా రజిత

చిగురుమామిడి: ఐకేపీ చిగురుమామిడి మండలం ఏపీఎంగా మండల రజిత నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం నుంచి బదిలీపై వచ్చారు. కాగా గురువారం ఆమె చిగురుమామిడి ఐకేపీ కార్యాలయాన్ని సందర్శించారు. చిగురుమామిడి ఏపీఎం మట్టెల సంపత్ చొప్పదండికి బదిలీపై వెళ్లారు. బెజ్జంకి మండలం నుంచి బదిలీపై వచ్చిన సంపత్ దాదాపు పదేళ్ల పాటు చిగురుమామిడి ఏపీఎంగా విధులు నిర్వహించారు. మండలంలో 37 వీవోల పరిధిలోని 990 స్వశక్తి సంఘాలను ఒక్కతాటిపై నడిపించిన ఘనత సంపత్‌కు దక్కింది.

నిబంధనలకు విరుద్ధం.. నిరుపయోగం



నవాబుపేట ప్రభుత్వ పాఠశాలలో క్రీడా ప్రాంగణం, ఎక్సర్‌సైజు బార్లు

చిగురుమామిడి: మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్మించిన క్రీడా ప్రాంగణాలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. గత పాలకులు ఇష్టానుసారంగా నిర్మించారని, నిర్మాణాల్లో అవకతవకలు జరిగాయనే విమర్శలు వెలువడుతున్నాయి. మండలంలోని 17 గ్రామాలుండగా పీచుపల్లిలో మాత్రం నిర్మించలేదు. 2021–22వ సంవత్సరంలో ఈజీఎస్ కింద ప్రతీ క్రీడా ప్రాంగణానికి రూ.లక్ష మంజూరయ్యాయి. కొన్ని క్రీడా ప్రాంగణాల్లో ఎక్సర్‌సైజులు చేసేందుకు డబుల్స్, సింగిల్స్ బార్లు, ఖోఖో, వాలీబాల్ కోర్టులు ఏర్పాటు చేసినా మరికొన్ని ప్రాంగణాల్లో ఏర్పాటు చేయలేదు. ఆయా గ్రామాల్లో అప్పటి ప్రజాప్రతినిధులు ఎక్కడపడితే క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అప్పటి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఎకరం లేదా ఇరువై గుంటల ప్రభుత్వ స్థలంలోనే క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాలి. స్థలం చుట్టూ పచ్చని మొక్కలు నాటాలి. కానీ కొన్ని గ్రామాల్లో సరైన స్థలం లేక పదిగుంటల స్థలంలో నిర్మించారు. గ్రామాలకు దూరంగా ఏర్పాటు చేయడంతో వినియోగించుకోవడం లేదు. నిబంధనలు పాటించకుండా పనులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు ఆమోదం తెలిపారని, వీటన్నిటిపై సమగ్ర విచారణ జరపాలని ఆయా రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వం విద్యార్థులు, యువత కోసం నిర్మించిన క్రీడా ప్రాంగణాలను వినియోగించుకోవాలని ఈజీఎస్ చిగురుమామిడి ఏపీవో, టీఏ రవిరాజా కోరుతున్నారు.



కిందపడిన విద్యుత్ స్తంభం.. తప్పిన ప్రమాదం



చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం కానవేని కనకయ్య వ్యవసాయభూమిలో విద్యుత్ స్తంభం ప్రమాదవశాత్తు పడిపోయింది. ప్రధాన లైన్ స్తంభం పడిపోవడం, ఆ సమయంలో కరెంట్ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని రైతులు అన్నారు. దీని పరిధిలో దాదాపు పది చిన్న ట్రాన్స్‌ఫార్మర్లు, ఇరవైకిపైగా వ్యవసాయమోటారు కనెక్షన్లు ఉంటాయని జేఎల్ఎం విజేందర్, మామిడి తోటలో ట్రాక్టర్‌తో దున్నుతుండగా స్తంభం హఠాత్తుగా పడిపోయిందని సదరు రైతు తెలిపారు. స్తంభాన్ని తక్షణమే సరిచేయాలని రైతులు కోరుతున్నారు.



శంకరపట్నం: మండలంలోని మెట్‌పల్లి పెద్ద చెరువు మత్తడి ప్రమాదకరంగా ఉంది. మత్తడికి పగుళ్లు ఏర్పడటంతో భారీ వర్షాలకు కూలిపోయే ప్రమాదం ఉందని ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని రైతులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
కవిత, ఇరిగేషన్ డీఈ, సెల్ నం.91778 12458

రైతు సంఘం మండల అధ్యక్షుడిగా అనిల్



జవ్వాజి అనిల్

ఇల్లందకుంట: తెలంగాణ రైతు సంఘం ఇల్లందకుంట మండల కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జవ్వాజి అనిల్, ప్రధాన కార్యదర్శిగా తిప్పరబోయిన శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా చింతల కౌశిక్, ఉపాధ్యక్షుడిగా ఉజ్జోతుల రవి, కుమార్, రమేష్, కమిటీ సభ్యులుగా వెంకటేశ్వర్లు, తిరుపతి, ప్రశాంత్, సురేష్, రాజు, ఓదెలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారం దిశగా నిరంతరం పోరాటం చేసే విధంగా నూతన కమిటీని ఎన్నుకున్నామని తెలిపారు.

సన్మానం



సన్మానిస్తున్న నాయకులు

జమ్మికుంట: మున్సిపల్ పరిధి అంబేద్కర్‌కాలనీ యూత్ ఆధ్వర్యంలో మున్నూరుకాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పొనగంటి మల్లయ్యను గురువారం పుష్పగుచ్ఛం, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో డాన్ రమేష్, గుల్లి ప్రతాప్, వడ్లూరి భాస్కర్, సంపత్, బిట్ల అఖిల్, సిద్ధు, వెంకటేష్, ఎండీ షఫీ తదితరులు పాల్గొన్నారు.



పొలాల్లో ఇసుక మేటలు

శంకరపట్నం: ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని కరీంపేట గ్రామం వరిపొలాల్లో ఇసుక మేటలు వేసింది. వరదల కారణంగా ఇసుకు పొలాల్లోకి చేరిందని, కొత్తగట్టు, కన్నాపూర్, తాడికల్ గ్రామాల్లోని పొలాల్లో ఇదే పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు.

పదోన్నతుల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి



డీఈవోను కలిసిన తపస్ నాయకులు

కరీంనగర్: జిల్లాలో పదోన్నతుల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కట్ట రాజేశ్వర్, అన్నమనేని తిరుపతిరావు అన్నారు. జిల్లా విద్యాశాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన చైతన్యజైనీని తపస్ జిల్లా శాఖ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే పదోన్నతుల ప్రక్రియ జాబితాల త యారీ, ఖాళీల భర్తీ, సీనియారిటీ రూపొందించడంలో పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు. కా ర్యక్రమంలో తపస్ నాయకులు రాజేశ్వర్, తిరుపతి రావు, కరుణాకర్‌రావు, సంపత్‌కుమార్, హరిచరణ్, శ్రీనివాస్, సత్యనారాయణరావు, సత్యం, సత్యనా రాయణ, శ్రీకాంతరావు, నాగరాజు, సంపత్‌రెడ్డి, చ ంద్రశేఖర్,శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

డీఈవోను కలిసిన టీఆర్‌టీఎఫ్ నాయకులు

ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనీని గురువారం టీఆర్‌టీఎఫ్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌టీఎఫ్ నాయకులు ఖాజామంజూరలీ, అశోక్‌రావు, ప్రభాకర్‌రావు, మహేందర్‌రాజు, భానుప్రకాశ్, సర్వర్, హబీబుర్ రహమాన్, లక్ష్మీపతి, గంగాధర్, పుల్లూరి సత్యనారాయణ, సలీం, అనిల్, అరవింద్, అక్తర్ పాషా, రామారావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ టీచర్స్ యూనియన్ నాయకులు..

డీఈవో చైతన్య జైనీని తెలంగాణ టీచర్స్ యూనియన్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. టీటీయూ నాయకులు గంప చంద్రశేఖర్, ఈశ్వరయ్య, ఆంజనేయులు, కరుణాకర్‌రెడ్డి, సంపత్‌కుమార్, శ్రీనివాస్, సహదేవ్, శ్రీనివాస్, ఆనందం, దేవేందర్‌రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, సదయ్య, ఉమేశ్‌గుప్తా, మహేశ్, నరేశ్, రవీందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు చెల్లించాలని నోటీసులు

శంకరపట్నం: మండలంలోని రైస్ మిల్లర్ల యజమానులకు గురువారం హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి అశోక్ నోటీసులు జారీ చేశారు. కొంతమంది మార్కెట్ లైసెన్స్ ఫీజు చెల్లించకపోవడంతో నోటీసులు జారీ చేశామన్నారు.

నియామకం

కరీంనగర్‌క్రైం: శాతవాహన యూనివర్సిటీ బాయ్స్ హాస్టల్ వార్డెన్‌గా బాటనీ హెచ్‌వోడీ సాయిని కిరణ్‌ను నియమిస్తూ రిజిస్ట్రార్ జాస్తి రవికుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. వీసీ ఉమేశ్‌కుమార్, ఎగ్జామినేషన్ కంట్రోలర్, తదితరులు అభినందించారు.